## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 82 సోమవారం, జూన్ 24, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## రైతులను వదలని మోసగాళ్లు.. ఆఫర్ల పేరుతో ఘరానా మోసం

**రైతులకు నకిలీ విత్తనాలు శాపంగా మారాయి. మొక్క మొలవక ముందే రైతు కుదేలవుతున్నాడు.**

**నకిలీ విత్తనాల విక్రయాలు మార్కెట్?లో జోరుగా జరుగుతున్నాయి.**



మార్కెట్ మాయగాళ్లను కట్టడి చేయడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం, మరికొందరి చేతివాటం రైతులకు కన్నీటిని మిగులుస్తున్నాయి. తొలకరి వానల ప్రారంభంతో ఖరీఫ్ సీజన్?కు సిద్ధమవుతున్నారు రైతులు. దుక్కిదున్ని, ఎరువులు వేసి విత్తనాల కోసం షాపులు ముందు బారులుదీరి మరీ కొనుగోలు చేస్తున్నారు రైతులు.రైతులకు నకిలీ విత్తనాలు శాపంగా మారాయి. మొక్క మొలవక ముందే రైతు కుదేలవుతున్నాడు. నకిలీ విత్తనాల విక్రయాలు మార్కెట్?లో జోరుగా జరుగుతున్నాయి. మార్కెట్ మాయగాళ్లను కట్టడి చేయడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. కొందరు అధికారుల నిర్లక్ష్యం, మరికొందరి చేతివాటం రైతులకు కన్నీటిని మిగులుస్తున్నాయి. తొలకరి వానల ప్రారంభంతో ఖరీఫ్ సీజన్?కు సిద్ధమవుతున్నారు రైతులు. దుక్కిదున్ని, ఎరువులు వేసి విత్తనాల కోసం షాపులు ముందు బారులుదీరి మరీ కొనుగోలు చేస్తున్నారు రైతులు. కొనుగోలు చేసిన విత్తనాలను సాగు విధానాల ప్రకారం పొలాల్లో ఎదజల్లుతారు రైతులు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఈ ఏడాది అయినా లాభదాయకంగా ఉండాలని ఎన్నో ఆశలతో సాగుకు సమాయత్తం అవుతున్నారు. అలా ఆశలు పెట్టుకున్న రైతులకు ఆదిలోనే హంసపాదులా మారుతుంది నకిలీ విత్తనాల వ్యవహారం. నాటిన విత్తనాలతో మొక్క మొలిచి ఏపుగా పెరుగుతుందని అనుకుంటే, తాము నాటిన విత్తనాలు రోజులు గడుస్తున్నా మొలకెత్తడం లేదు. దీంతో తాము మోసపోయామని లబోదిబోమంటున్నారు రైతులు. నకిలీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోయిన ఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో నెలకొంది.ఈ జిల్లాలో అత్యధికంగా వర్షాధార ప్రాంతం కావడంతో ప్రత్తి, మొక్కజొన్న పంటను ఎక్కువగా సాగు చేస్తుంటారు రైతులు. అధిక మొత్తంలో మొక్కజొన్న, ప్రత్తి సాగు చేస్తుండటంతో విత్తనాల డిమాండ్ కూడా అంతే స్థాయిలో ఉంటుంది. విత్తనాలు సరఫరా చేసే కంపెనీలు కూడా ఒకటి, రెండు కాకుండా అనేక రకాల కంపెనీలు ఉంటాయి. ఈ క్రమంలోనే బ్రాండెడ్ కంపెనీల ముసుగులో నకిలీలు ఎంటర్ అవుతున్నారు. అలాంటి నకిలీలు తమకున్న మార్కెటింగ్ స్కిల్స్?తో బ్రాండెడ్ కంపెనీలను మించి రైతులను ఆకర్షించేందుకు ప్రకటనలు గుప్పిస్తున్నారు. తమ మాయాజాలంతో విత్తనాలు అమ్మే షాపులకు ఆఫర్లు గుప్పించి పెద్ద మొత్తంలో మార్కెట్?లో తమ విత్తనాలు అమ్ముడుపోయేలా ప్లాన్ చేస్తారు. అలాంటి మాయగాళ్ళ వలలో పడి నిలువునా మునిగిపోతున్నారు రైతులు. సహజంగా ఎకరానికి ఒక ప్యాకెట్ నుండి రెండు ప్యాకెట్స్ వరకూ ఎదజల్లుతుంటారు. అలా వేసిన తర్వాత కొద్ది రోజులకు మొక్కలు వస్తాయి. అయితే ఇక్కడ మాత్రం కొంతమేర మొక్కలు వస్తున్నాయి. ఇక చేసేదిలేక మళ్లీ మరో రెండు ప్యాకెట్లు తెచ్చి వేస్తున్నారు రైతులు. అలా తెచ్చిన ప్యాకెట్లలో కూడా యాభై నుండి వంద గ్రాముల వరకు తక్కువగా ఉంటాయి. 500గ్రాముల ప్యాకెట్ కొంటే అందులో కేవలం 400 నుండి 450 గ్రాముల మాత్రమే ఉంటున్నాయి.ఓ వైపు మొలకెత్తక, మరో వైపు తూనికల్లో తేడాతో పొలంలో విత్తనాలకే అధిక పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. అసలు మొక్క ఎందుకు మొలకెత్తడం లేదని విత్తనం వేసిన ప్రాంతంలో త్రవ్వి చూస్తే అక్కడ విత్తనాన్ని పురుగులు తినేసి కనిపిస్తుంది. సహజంగా నాణ్యమైన విత్తనాలను భూమిలో ఎదజల్లిన తరువాత పురుగులు తినకుండా, కుళ్ళిపోకుండా ఉండేందుకు కెమికల్స్?తో ప్రక్రియ చేసి విత్తనాలు తయారుచేస్తారు. కానీ నాసిరకం విత్తనాలు కావడంతో అలాంటి ప్రక్రియ చేయకపోవడం వల్ల విత్తనాలు మొలకెత్తడం లేదని గుర్తించారు. పంట సాగులో ఆలస్యం అయ్యి మొక్కలకు అనేక రకాల సమస్యలు తలెత్తుతున్నాయని వాపోతున్నారు రైతులు. సరైన సమయానికి పంట వేయకపోవడం వల్ల తెగుళ్లకు తట్టుకోలేకపోవడం, దిగుబడి తక్కువ రావడం జరుగుతుంది. అయితే మార్కెట్ లో ఉన్న విత్తనాల డిమాండ్?ను పసిగట్టి వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. విత్తనాలు కొనుగోలు చేస్తున్న సమయంలో ఏవి మంచి విత్తనాలు? ఏవి నకిలీ విత్తనాలు అని గుర్తించడం రైతులకు తెలియదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన షాపులు కావడంతో అక్కడ అమ్మే ప్రతి విత్తనాలు మంచివే అనుకుంటారు రైతులు.పొలంలో విత్తనాలు ఎదజల్లిన తరువాత కొన్ని సందర్భాల్లో పొలాల్లో విత్తనాలు మొలకెత్తడం వరకు బాగానే ఉంటుంది. కానీ తెగుళ్లు తట్టుకునే స్వభావం ఉండకపోవడం వల్ల పురుగు మందుల పెట్టుబడి పెరిగిపోతుంది. ఇదిలా ఉంటే ఏదో ఒకలా మొక్కలు పెరిగి ఇక దిగుబడి వచ్చే సమయం వచ్చిందని ఆశతో ఎదురుచూస్తుంటారు. అయితే పెరిగిన మొక్క పెరిగినట్లే ఉంటుంది కానీ ఎంతకీ దిగుబడి రాదు. అప్పటికే పొలం మీద వేల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టి ఉంటారు రైతులు. చివరికి అధికారుల సహాయంతో దిగుబడి రాలేదని పరిశీలిస్తే చివరికి అవి నాసిరకం విత్తనాలు అని తెలుసుకొని వేలాది రూపాయలు బూడిదలో పోసిన పరిస్థితిలా ఏర్పడిందని లబోదిబోమంటుంటారు రైతులు.



## కుక్కల దాడి నుంచి తప్పించుకుని.. కాపాడండంటూ ఎమ్మెల్యే ఆఫీసుకు వచ్చిన చుక్కల దుప్పి..


తమ తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తుంటారు. అలాంటిది మూగజీవాలు కూడా తమ గోడును విలపించేందుకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన సంఘటన సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఇంతకు ఇది ఎక్కడో కాదు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరిగింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జనరణ్యాంలోకి వచ్చిన చుక్కల దుప్పిపై కుక్కలు దాడి చేశాయి.తమ తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తుంటారు. అలాంటిది మూగజీవాలు కూడా తమ గోడును విలపించేందుకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన సంఘటన సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఇంతకు ఇది ఎక్కడో కాదు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరిగింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జనరణ్యాంలోకి వచ్చిన చుక్కల దుప్పిపై కుక్కలు దాడి చేశాయి. దీంతో తీవ్ర రక్తస్రావంతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ క్యాంపు కార్యాలయంలోకి వచ్చింది. గాయాలపాలైన చుక్కల దుప్పిని చూసి వెంటనే అటవీ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సతీమణి మట్టా రాగమయి ఫోన్? చేశారు. దీంతో ఫారెస్ట్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని వైద్య సేవలు అందించారు.సహజంగా ప్రజల సమస్యలను చెప్పుకునేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తుంటారు. అలాంటిది సత్తుపల్లి నడిబొడ్డున ఉన్న అర్బన్ పార్క్?లో నుంచి బయటకు వచ్చిన చుక్కల దుప్పి కుక్కల దాడిలో గాయపడి తనను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చినట్టుందని స్థానికులు సరదాగా అనుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా అర్బన్ పార్క్ నుంచి బయటకు వచ్చిన దుప్పులు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృత్యు వాత పడిన దాఖలాలు కూడా చాలా ఉన్నాయి. వృత్తి రీత్యా డాక్టర్ కుటుంబానికి చెందిన మట్టా రాగమయి, దయానంద్?లు తెలియని వారుండరు. వారికి మూగ జీవాలంటే మక్కువ ఎక్కువే. కోవిడ్ కాలంలో కోతులకు తరుచుగా ఆహారం కూడా పెట్టేవారు.

## అమరావతి రైతుల పాదయాత్ర.. సీఎం చంద్రబాబు నిర్ణయంపై హర్షం




ఏపీలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి రైతులు దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. రాజధాని రైతుల ఉద్యమ ఆకాంక్ష నెరవేరడంతో అమరావతి నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రి వరకు పాదయాత్ర చేశారు. ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు దీరి.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన ప్రారంభించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత అమరావతి సందర్శించి.. రాజధాని నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఏపీలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి రైతులు దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. రాజధాని రైతుల ఉద్యమ ఆకాంక్ష నెరవేరడంతో అమరావతి నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రి వరకు పాదయాత్ర చేశారు. ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు దీరి.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన ప్రారంభించారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత అమరావతి సందర్శించి.. రాజధాని నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. దాంతో గత ప్రభుత్వం మూడు రాజధానులు ప్రకటించిన నాటి నుంచి నిరసనలు చేస్తున్న అమరావతి రైతులు.. చంద్రబాబు హామీపై హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలో రాజధానికి మళ్లీ అడుగులు పడుతుండగా.. ఉద్యమ ఆకాంక్ష నెరవేరిందంటూ విజయవాడ దుర్గమ్మ ఆలయం వరకు అమరావతి రైతులు పాదయాత్ర చేపట్టారు. రాజధాని ఉద్యమం విజయం సాధించడంతో అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రికి పాదయాత్ర చేశారు. తెల్లవారుజామున తుళ్లూరు శిబిరం దగ్గర రైతులు, మహిళలు పొంగళ్లు చేసుకుని పూజలు నిర్వహించారు.ఆ తర్వాత కాలినడకన ఇంద్రకీలాద్రికి వెళ్లి.. దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో పొంగళ్లు, చీర-సారె సమర్పించారు. తుళ్లూరు నుంచి రాయపూడి, రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి, కరకట్ట, ప్రకాశం బ్యారేజీ మీదుగా ఇంద్రకీలాద్రి వరకు పాదయాత్ర కొనసాగగా.. రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇక గత ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించిన అమరావతి రైతులు.. 2020 జనవరి 10న విజయవాడ దుర్గమ్మకు మొరపెట్టుకునేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ఏపీలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకున్నట్లు తెలిపారు

## దంచికొట్టిన వర్షం.. మరో రెండు రోజులు రెయిన్ అలెర్ట్



%ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నగరంలో పలు చోట్ల ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రోడ్డుపై వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. రాష్ట్రంలో మరో 2 రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఉపరితల ఆవర్తనం ప్రభావంతో హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట్, మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, మాదాపూర్,

## ఈ ప్రాంతాలను కలుపుతూ రాజధాని అమరావతికి రైల్వే లైన్



ఆంధ్రప్రదేశ్?లో అలా ప్రభుత్వం మారిందో లేదో ఇలా కొత్త ప్రాజెక్టులు ఊపందుకుంటున్నాయి. అమరావతిని త్వరితగతన పూర్తిచేసేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూ పొంది స్తు న్నారు. అమరావతి రాజధాని ప్రారంభ సమయంలో అనేక ప్రాజెక్టుల కు అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్లాన్ చేసింది. ఆయా ప్రాజెక్టులను తిరిగి గాడిన పెట్టేందుకు సర్కార్ చర్యలు తీసుకుంటుంది ఆంధ్ర ప్రదేశ్?



## గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

జనసముద్రం ప్రతినిధి పెద్దకడబూరు :మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలలో భాగంగా ఆదివారం యువతకు పరుగు పందెం నిర్వహించారు. ఈ పందెంలో కురువ.ఎల్లప్ప ప్రథమ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటారు. కురువ.ఎల్లప్ప, కురువ లక్ష్మన్నకు పెద్దకడబూరు మండల వైస్ ఎంపీపీ కే.ముత్తమ్మ, మాజీ ఎంపీటీసీ కెపి.యల్లప్ప గారు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. అలాగే పరుగు పందెంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.




## రక్షక భటుడు రైతు ఐన వేళ....అరక పట్టి...కొండ్ర లేసి.... తుంగతుర్తి సిఐ... శ్రీను నాయక్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామం గ్రామములోని విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళుతుండగా రైతు నాగలి పట్టి దున్ను తున్నాడు అది చూసి సిఐ నాగలి పట్టి దున్నాడు ఎంతో సంతోషం తో తన చిన్ననాటి మధురస్మృతులు నెమరు వేసుకుంటూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుటుంబం వ్యవసాయ కుటుంబమని తాను డిగ్రీ చదివే అంతవరకు వ్యవసాయం చేశానని రైతు ఎంతో కష్టపడి పంట పండిస్తే ఈరోజు మనకు మూడు పూటలా తిండి దొరుకుతుందని ఆయన తెలియజేశారు ఇలా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు అక్కడ ఉన్న రైతులు అందరూ ఆయనను చూసి ఆశ్చర్యపోయారు వీరిని ఆదర్శంగా తీసుకొని అందరూ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇక్కడ ఉన్న రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## చిన్నవెంకన్న శ్రీవారి సేవలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజక వర్గంప్రతినిధి )ద్వార కాతిరుమల, జూన్ 23: ప్రముఖ పుణ్యక్షేత్రం ప్రధాన దేవాలయాల్లో ఒకటిగా సంతరిం చుకున్న ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న. తాడేపల్లిగూడెం. కూటమి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం. స్వామివారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని ఆలయ మర్యాదలతో అధికారులు అందించడం జరిగింది. అనంతరం. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ. జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ తనమీద నమ్మకం ఉంచి తాడేపల్లిగూడెం ఉమ్మడి కూటమి ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు నాయకుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ చిన్న వెంకన్నస్వామివారి ఆశీర్వాదంతీసుకోవడం జరిగిందని జనసేన బిజెపి టిడిపి నాయకులుకార్యకర్తల అభిమానుల ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందని. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు, ద్వారకాతిరుమలస్థానిక జనసేన బిజెపి టిడిపి కూటమినేతలు,ఉన్నారు.




## కొత్త రేషన్కార్డులు పించన్ ఎప్పుడు ఇస్తారు

జనసముద్రం వార్తలు జూన్23మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి భవన నిర్మాణం లో పని చేసే కార్మికులకు కార్మిక మహిళా సమైఖ్య అద్వర్యంలో భర్త చనిపోయినా దున్నపోతుల లక్ష్మి. మరియు మేకల పద్మ. అనే కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు నుండి ఒకొక్కరికి ఒక లక్ష ముప్పాయివేలు అంధజేయడం జరిగింది. ఇ సందర్బంగా కార్మిక మహిళా సమక్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్ భీ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల వెంటనే అమలు పర్చాలని ముక్యంగా కొత్త రేషన్ కార్డులు ఫించన్లు అర్హులైనా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలని ప్రబుత్వానికి విఘ్నప్తి చేసారు. ఇ కార్యక్రమంలో ఆ సంఘ చేతా కార్మిక సంగ నాయకులు మీరా. వఢ్ర సంగ నాయకులు. డి యాదగిరి తధితరులు పాల్గొన్నారు

## విద్యుత్ గతంతో మరణించినటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త లింగన్న వెంకన్న కి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 23 మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త లింగాల వెంకన్న గౌడ్ వరి పంట సాగు కోసం తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్నటువంటి విద్యుత్ మోటర్ కు సంబంధించిన వైర్లను సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరగడం వల్ల షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు ఈ విషయాన్ని ఆలస్యంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ కి తెలియడంతో హుటాహుటిన ప్రభుత్వ ఏరియా మార్చూరు రూమ్ దగ్గరికి వెళ్లి వారి యొక్క పార్థవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారువారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు,కాంగ్రెస్ పార్టీ కోసం నిత్యం కష్టపడే వ్యక్తి మన మధ్యల లేకపోవడం చాలా బాధాకరమైన చింతించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ విభాగాల నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## కేంద్ర హెూం సహాయ మంత్రి ఇల్లు ముట్టడించిన విద్యార్థి సంఘాలు

### నీట్ పరీక్ష రద్దుపై స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి నాయకులు

కరీంనగర్ జిల్లా(జనసముద్రం న్యూస్):కరీంనగర్ లో ఉద్రిక్తత నెల కొంది విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ ఇల్లును ముట్టడించారు. నీట్ పరీక్ష రద్దుపై స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు. ఈ సంఘటనలో పలువురికి సల్ప గాయాలు అయ్యాయి. అరెస్ట్ చేసి విద్యార్థి నాయకులను ఠాణకు తరలించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంట్లో ఉన్న సమయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బండి ఇల్లును ముట్టడి కార్యక్రమం చేపట్టడంతో కరీంనగర్ ఉద్రిక్తత నెలకొంది. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఎ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నీట్ విద్యార్థుల పట్ల ఎన్డిఎ ప్రభుత్వ వైఖరినీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ నీట్ సమస్యపై మాట్లాడకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉదయం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ క్యాంప్ ఆఫీస్ ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ ఎఫ్, ఎన్ఎస్యూఐ, పిడిఎస్యూ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్టిఎ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థుల పట్ల ఎన్డిఎ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ నీట్ సమస్యపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ కార్యాలయం



ముట్టడించారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు, విద్యార్థి సంఘాల నాయకు ల మధ్య వాదోపవాదాలు, తోపులాట లాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు లాఠీ చార్జి చేశారు. పలువురికి స్టూడెంట్స్ నేతలకు సల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేశి పోలీస్ స్టేషన్ కు తరలించారు..

## విశ్వ సమాజం ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్ తెలంగాణ పీపుల్స్ జెఏసి జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూన్ 23 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ ను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి లింగంపల్లి దయానంద్, తెలంగాణ పీపుల్స్ జెఏసి జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం అనే పంచ భూతాలు, ప్రకృతి ఆధారంగా మానవ జీవన విధానంలో మార్పులను స్వాగతించడం ద్వారా నవ సమాజ నిర్మాణానికి విశ్వ సమాజం కృషి చేస్తుందన్నారు. వరంగల్ లో జూన్ 30న నిర్వహించనున్న విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ముఖ్యఅతిథిగా ప్రజా కవి జయరాజు, ప్రధాన వక్తగా కవి, విమర్శకుడు గుంటూరు లక్ష్మీ నరసయ్య పాల్గొననున్నారన్నారు.ఈనెల 30న జరగనున్న విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ప్రకృతి వాదులు, ప్రజాస్వామ్యవాదులు కవులు, కళాకారులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, నోపా అధ్యక్షులు యలమందల కృష్ణ ప్రసాద్



ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా కన్వీనర్ వేముల రవీందర్ విశ్వ సమాజం నిర్వాహకులు బాజె సైదులు, భూక్యా సత్యనారాయణ, రాధాకృష్ణ, శ్రీను గౌడ్, అక్కెర బ్రహ్మ చారి, కొట్టే రంజిత్ కుమార్, ఇరుగు మనోజు, ఇంగిలి రాజు, చైన్ సాంబ శివరావు, కాట్రేవుల మహేష్, కూరపాటి సతీష్, వల్లపు నగేష్, అంబాల కుమార్, ఇన్నారపు అనిల్ ఎం. డి. జావిద్ ఉన్న మహ్మద్, తదితరులు పాల్గొన్నారునిర్వాహకులు భూక్యాసత్యనారాయణ దర్శనం రామకృష్ణ అక్కెర బ్రహ్మ చారి కొట్టే రంజిత్ కుమార్ విశ్వ సమాజం.

## తెలంగాణ ప్రభుత్వం రైతులకురెండు లక్షల రూపాయలు ఒకేసారిరుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నరైతాంగం.

### రాష్ట్ర విభజన కారణంగా ఏపీలో భూములున్న తెలంగాణ వారికి కూడా ఈ రుణమాఫీని వర్తింప చేయాలి.

జనసముద్రం జూన్ 23 బ్యూరో చీఫ్.ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ ముఖ్యంగా రైతాంగానికి ఒకే విడతలు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ప్రభుత్వానికి లక్షలాదిమంది రైతులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితులలో సుమారు 35 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేయడం ఆర్థికంగా పెను భారమే అయినప్పటికీ రైతు సంక్షేమం పట్ల పూర్తి అభిమానం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలుచేయడం రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభిమానం తేట తెల్లమవుతోందని మేధావులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో నివసిస్తున్న ప్రజల భూములు రాష్ట్ర విభజన అనంతరం కొంతమంది తెలంగాణ ప్రజల వ్యవసాయ భూములు విభజన కారణంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో ఉన్నాయని గత ప్రభుత్వంలో వారికి రుణమాఫీ అందలేదని, కనీసం ఇప్పుడైనా తెలంగాణ ప్రజలైన వారికి కూడా రుణమాఫీని వర్తింప చేయాలని తెలంగాణప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## జమ్మికుంట లో స్వర్గీయ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి.

//జన సముద్రం న్యూస్ జమ్మికుంట.ప్రతినిధి సతీష్ పల్లె // భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా బలి దాన్ దివాస్ కార్యక్రమాన్ని జమ్మికుంట బీజేపీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ గారి ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ కైలాసకోటి గణేష్ మోతే స్వామి ఇంటికల స్వరూప తుడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు రావుల శ్రీనివాస్ రాకేష్ ఠాగూర్ కొండ్లె నాగేష్ మేక సుధాకర్ రెడ్డి పత్తి జనార్దన్ రెడ్డి శీలం జయప్రకాష్ గర్రెపల్లి నిరూప రాణి రాచపల్లి ప్రశాంత్ అప్పల రవీందర్ ముకుంద సుధాకర్ ఉడుగుల మహేందర్ వేముల జగన్ దార కృష్ణ రాపర్తి ప్రవీణ్ బద్రి వీణవంక శివ గుర్రం పరశురాములు ఆవంచ వెంకటేష్ కనమల లక్ష్మి కేశ స్వరూప రాపర్తి అఖిల్ దామెర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..



## చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో పార్టీ కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు.

### చిత్రపటానికి పార్టీ కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు

దేశం కోసం శ్యామ్ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాస్ చారి పేర్కొన్నారు. ఆదివారం దేవలమ్మ నాగారం పార్టీ కార్యాలయంలో శ్యామ్ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 'ఒకే ప్రధాని..ఒకే జెండా ఒకే చట్టం' అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. గ్రామ బూత్ అధ్యక్షుడు పాక రఘు యాదవ్, పందుల వెంకటేశం గౌడ్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రమేష్ కొయిగుర రాజేష్ గౌడ్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు రెవల్లి స్వప్న, పాల్గొన్నారు.





## కార్పోరేటర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం

కరీంనగర్(జనసముద్రం న్యూస్): కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఆదివారం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. కార్పొరేటర్లు మున్సిపల్ కార్పొరేషన్లోని పలు సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ మేయర్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని ప్రజల పక్షాన కార్పొరేటర్లు అండగా ఉండాలన్నారు. కార్పొరేటర్లు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు

## నేషనల్ హైవే యాక్సిడెంట్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరి నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆదివారం మధ్యాహ్నం రెండు కార్లు ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి గాయపడిన వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులకు సమాచారం అందజేయడంతో ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## కొత్త రేషన్కార్డులు పింఛన్ ఎప్పుడు ఇస్తారు

భవన నిర్మాణం లో పని చేసే కార్మికులకు కార్మిక మహిళా సమైఖ్య అద్వర్యంలో భర్త చనిపోయినా దున్నపోతుల లక్ష్మి. మరియు మేకల పద్మ. అనే కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు నుండి ఒకొక్కరికి ఒక లక్ష ముప్పాయివేలు అంధజేయడం జరిగింది. ఇ సందర్భంగా కార్మిక మహిళా సమక్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్ భీ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల వెంటనే అమలు పర్చాలని ముక్యంగా కొత్త రేషన్ కార్డులు ఫించన్లు అర్హులైనా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలని ప్రబుత్వానికి విఘ్నప్తి చేసారు. ఇ కార్యక్రమంలో ఆ సంఘ చేతా కార్మిక సంగ నాయకులు %ాఖ% మీరా. వఢ్ర సంగ నాయకులు. డి యాదగిరి తధితరులు పాల్గొన్నారు




## అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది

### గంగపుత్ర సంఘం పేద విద్యార్థులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 23:అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం పేద విద్యార్థులకు జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె సొంతంగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. గంగపుత్ర సంఘం ప్రతినిధులకు ఎల్లవేళలా అండగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ , బైరు అనిల్, సిద్ధిరాములు కిట్టు సూర్యప్రకాష్ గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, దుర్గయ్య పాల్గొన్నారు

## సంతాన వేణుగోపాలస్వామి రథోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముక్కా వరలక్ష్మి..

### ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 23 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోపెనగలూరు పెనగలూరు మండలం గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి రథోత్సవానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి వారి సతీమణి "అన్న పూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు" హాజరై, పూజలు నిర్వ హించారు, అనంతరం పెనగలూరు మండల నాయకులు కార్యకర్తలు "అన్న పూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారి ని" సన్మానించారు, ఈ కార్యక్రమంలో పెనగలూరు మండల్ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## చొప్పదండి ఎమ్మెల్యేను పరామర్శించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):భార్య వియోగంతో దుఖంలో ఉన్న చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యంను ఆదివారం రోజున పరామర్శించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.. సత్యం సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధైర్యం చెప్పి పిల్లలను కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## స్థానిక సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధమే:పల్లగొర్ల మోదీరాందేవ్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం వలిగొండ బీసీ ఆఫీసులో వివిధ బీసీకుల,సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 42% రిజర్వేషన్లు ఇవ్వక పోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుద్దన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు.మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని,అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు.ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి,చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ ముదిరాజ్,మనీల్,గొలుసుల మధు,వెంకట్ గౌడ్,సురేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ బదిలీ



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 23 ఏలూరు : ప్రజా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ బదిలీ అయ్యారు. సుమారు రెండున్నర సంవత్సరాలు ఏలూరు జిల్లా ప్రజలకు సేవలు అందించిన ప్రసన్న వెంకటేష్ జిల్లా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసి సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయనున్నారు. కూటమి ప్రభుత్వం నూతనంగా భాద్యతలు తీసుకున్న తర్వాత అధికారుల బదిలీలు సర్వ సాధారణమైన కలెక్షర్ ప్రసన్న వెంకటేష్ బదిలీలలో భాగంగా జిల్లా విడిచి వెళ్లడం ఏలూరు జిల్లా ప్రజలను మాత్రం కాస్త బాధ కలిగించిందని చెప్పచు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సేవకాలంలో ముఖ్య సంఘటనలు . జనవరి 26, 2022న జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్గా చేరారు మరియు గతంలో పశ్చిమ గోదావరిని ఏలూరు %ఉ% కొత్త పశ్చిమ గోదావరి, రాజమండ్రి గా విభజించారు.చారిత్రక 'గోదావరి నదిలో వరదలు' (గత 3-4 దశాబ్దాలలో కూడా అత్యధికం) రెండు సార్లు నిర్వహించబడ్డాయి, వేలాది మందిని రక్షించి ఖాళీ చేయించి సహాయక సేవలను అందించారు. మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం %ఉ% పోషణపై దృష్టి సారించింది. ప్రాజెక్ట్ అక్షజ: సెయింట్ మారిస్ కళాశాలతో కలిసి,మండలాల్లో పోషకాహార లోపం ఉన్న పిల్లలు రక్తహీనత ఉన్న మహిళలకు %జూ=% చొరవ ద్వారా అనుబంధ పోషకాహారాన్ని అందించారు. చొరవ యొక్క ఫలితం దాదాపు 30% మంది పిల్లలు %ఉ% గర్భిణీ స్త్రీలు పోషకాహార లోపం రక్తహీనత నుండి 5 నెలల్లో బయటపడ్డారు. పేదలు మరియు వృద్ధుల ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించారు.పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో ఎక్సలెన్స్ కోసం %ూవీ% అవార్డు" కోసం రెండు సార్లు షార్ట్లిస్ట్ చేయబడింది.. %జూ=% నిధుల కింద వ్యక్తిగత ఆసక్తి ఆధారంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది., పాఠశాలల్లో 5 కొత్త లైబ్రరీల ఏర్పాటు, 45 లక్షలతో కొత్త దిబ్బ డిగ్రీ కళాశాలకు లెక్చర్ హాల్, జిల్లా అతిథి గృహం, ఉద్యోగుల కోసం జిమ్, డెస్టిట్యూట్ చిల్డ్రన్ హెూమ్ మొదలైనవి. పిల్లలు లేని తల్లిదండ్రులను అనాథ పిల్లలను దత్తత తీసుకునేలా ప్రేరేపించారు మరియు కోవిడ్ అనాథ పిల్లలకు సహాయాన్ని అందించారు.కైకలూరు, దెందులూరు నియోజకవర్గాలలో కొల్లేరు ప్రభుత్వ భూముల ఆక్రమణలను తీవ్రంగా వ్యతిరేకించి, కొత్త ఆక్రమణల నుండి కొల్లేరును కాపాడారు. భూగర్భ జల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి బహుళ వ్యవసాయ చెరువులు, అమృత్ సరోవర్ ట్యాంకులు మరియు వర్షపు నీటి నిల్వ నిర్మాణాలను రూపొందించారు.నేషనల్ హైవేస్ అథారిటీ ద్వారా గ్రీన్ ఫైల్ హైవేని త్వరితగతిన అమలు చేయడం.ఆయుష్మాన్ భారత్ (భారత ప్రభుత్వం) కింద ఏలూరు జిల్లా 'సర్వే హెల్త్ కార్డ్'లో దేశంలో "మొదటి స్థానంలో" నిలిచింది. కలెక్టర్ చొరవతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నిధులు (%చీజూూ%) ద్వారా ఏలూరు పట్టణంలో 4 ఫౌంటైన్లు మరియు గ్రీనరీని అభివృద్ధి చేస్తున్నారు. శాంతియుత పద్ధతిలో మరియు నిష్పక్షపాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు.ఇలా జిల్లా కలెక్టరుగా అనేక కార్యక్రమాలు జిల్లాలో ప్రజలకు చేరువుగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ప్రసన్న వెంకటేష్ పలువురు ప్రజా సంఘాలు, ఉద్యోగం సంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు అభినందించారు. సమర్ధత, అంకిత భావం కలిగిన ప్రసన్న వెంకటేష్ సేవలను ప్రభుత్వం ఉన్నత స్థాయిలో వినియోగించుకోవాలని పలువురు కోరుతున్నారు

## బడిబాట కార్యక్రమానికి తూట్లు పొడిచిన ఇన్ చార్జి మండల విద్యాధికారి.

### వేగురుపల్లి ఉన్నత పాఠశాలపై తనిఖీలు పర్యవేక్షణలు ముమ్మరం చేయాలి.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 23 జూన్ కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్ మండల పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేగురుపల్లిలో బడిబాట కార్యక్రమం తూతూ మంత్రంగా కొనసాగడంతో నమోదు సంఖ్య పడిపోయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేగురుపల్లి ప్రధానోపాధ్యాయులు మానకొండూర్ మండల ఇన్ చార్జి విద్యాశాఖ అధికారి మియాపురం మధుసూదనా చారి తన మాతృ సంస్థను మైమరచి ఏ ఒక్కరోజు కూడా బడిబాట కార్యక్రమానికి హాజరైన దాఖలాలు లేవని ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఆదర్శంగా ఉండాల్సిన ఆ ఇన్ చార్జి మండల విద్యాశాఖ అధికారి జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొనకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,సామాజిక విశ్లేషకులు, విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జూన్ 1వ తేదీ నుండి జూన్ 19వ తేదీ వరకు జరపాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికినీ అట్టి ఆదేశాలను బేఖాతరు చేస్తూ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి తూట్లు పొడిచిన ఘనత ఆ మానకొండూర్ మండలం ఇన్ చార్జి విద్యాశాఖ అధికారికి దక్కింది. విధుల పట్ల నిర్లక్ష్యం కనబరుస్తూ ఉండడం విశేషం. డీఈవో కరీంనగర్ జనార్దన్ రావుకు సంకలో చేరి బానిసత్వంగా ఉండి నమోదు సంఖ్య పడిపోవడానికి గల ప్రధాన మూల కారణం ఉపాధ్యాయ సబ్బండ వర్గాలలో




చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల పలు ప్రైవేట్ పాఠశాలల నుండి నెలవారి మామూళ్లు వసూలు చేస్తూ డీఈఓ కరీంనగర్ జనార్ధన్ రావు ఒడి నింపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తద్వారా ఉన్నత పాఠశాల వేగురుపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య అంతంతమాత్రంగానే ఉంది. ప్రజాప్రతినిధులకు, వారి భర్తలకు బానిసగా వ్యవహరిస్తూ కరీంనగర్ డీఈఓ జనార్దన్ రావుకు చెంచాగా వ్యవహరిస్తూ ఉండడం పై మరియు ఆ ఇన్ చార్జి మండల విద్యాశాఖ అధికారి మియాపురం మధుసూదనాచారీ వింత చేష్ఠలు, వింత వైఖరిపై కరీంనగర్ నిఘా నేత్రంలో ఇమిడి ఉన్నాయి. బడిబాట కార్యక్రమానికి తూట్లు పొడిచి నమోదు సంఖ్య పడిపోవడానికి గల కారణాలపై ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జెడి) వరంగల్ కె.సత్యనారాయణ రెడ్డి తక్షణమే స్పందించి వేగురుపల్లి ఉన్నత పాఠశాలను తనిఖీలు-పర్యవేక్షణలు ముమ్మరం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సామాజిక విశ్లేషకులు కోరుతున్నారు.



## ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్..

### సానిపాయి పరిధిలో 4 ఎర్రచందనం దుంగలు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం..

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 23 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా సానిపాయ పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లు ను అరెస్టు చేసి, వారి నుంచి నాలుగు ఎర్రచందనం దుంగలతో పాటు కారు, మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ ఎస్ ఐ సురేష్ బాబు టీమ్ శనివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా సానిపాయ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. ముదుంపాడు అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిలో ముగ్గురిని పట్టుకో గలిగారు. వారిని తమిళనాడు తిరుపత్తూరు జిల్లా కు చెందిన విజయకుమార్ (37), మోహనవేల్ (25), శక్తివేల్ (27)లుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, ఆదివారం తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు



జన సముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి)కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ....ప్రకాశం జిల్లా దర్శి పట్టణం శివారులో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసి. గత ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్న డ్రైవింగ్ శిక్షణ రీసెర్చ్ సెంటర్ కు నూతన రవాణా శాఖ మంత్రి మంత్రి అయినా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన తొలి సంతకాన్ని డ్రైవింగ్ శిక్షణ. పరిశోధన కేంద్రం ఏర్పాటుకు రూ 18.51 కోట్ల అంచనాలతో ఫైల్ పై తొలి సంతకం పెట్టడం హర్షనీయమని నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గోవింద ప్రసాద్ మాదిగ అన్నారు. ఈ డ్రైవింగ్ స్కూలు ఏర్పాటుతో దర్శి నియోజకవర్గంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పడ్డ తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని తీసుకుపోవాలని ఉద్దేశంతోటి ముందుకు పోతుందన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమలు కూడా ఉంటాయన్నారు. దర్శి నియోజకవర్గంలో మాదిగల అభివృద్ధి కోసం దొనకొండ మండలంలో" తోళ్లపారిశ్రామిక శిక్షణా కేంద్రాన్ని" ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మురికిపూడి ప్రభాకర్. షడ్రక్. వెంకటేశ్వర్లు. చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు....



## చిన్నశంకరంపేట మండలం అంబాజీపేటలో గ్రామదేవతకు బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు


పోచమ్మ దేవతకు బోనాలు సమర్పణచిన్నశంకరంపేట మండలం అంబాజీపేటలో గ్రామ దేవత పోచమ్మ కు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. గవ్వలపల్లి, కొర్వీపల్లి, సంగయపల్లి తదితర గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మొక్కలు చెల్లించుకున్నారు.



## ఘనంగా డాక్టర్ శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రామచంద్రపురం లో ఆదివారం రోజు జనసంఘ వ్యవస్థాపకులు శ్రీ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగినది.కార్యక్రమంలో బిజెపి భువనగిరి మండల శాఖ అధ్యక్షులు చిర్క సురేష్ రెడ్డి,భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి భువనగిరి సిద్దు గౌడ్,కోల శివ,మరిపల్లి ఉదయ్,ఎడమ అనిలు,సిరికొండ ఉదేష్,భువనగిరి ఉదయ్, ప్రవీణ్,ఉదయ్ కిరణ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## దశదినకర్మలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం గోకరం గ్రామంలో భూదాన్ పోచంపల్లి ఎంపిటిసి మాధవి శ్రీశైలం తండ్రి బాలయ్య గౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళులర్పించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,తదితరులు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.23)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు.సెలవు దినం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.ఉచిత దర్శనానికి మూడు గంటల సమయం ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతుంది.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.



## స్వర్ణగిరికి పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి సమీపంలో ఉన్న స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు.భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకొని క్యూలైన్లలో నిలబడి స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్,ఉప్పల్,యాదగిరిగుట్ట నుండి ఆర్టీసీ బస్సులు ప్రత్యేకంగా నడపడంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది.




## శాస్త్రోక్తంగా యాదాద్రి స్వామివారి నిత్య కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట కొండపై ప్రధానాలయంలో ఆదివారం శ్రీ లక్ష్మీ నృసింహుల నిత్య కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉత్సవ మూర్తులను దివ్యమ నోహ రంగా అలంకరించారు.యాగశాలలో సుదర్శన నరసింహ యాగం జరిపిన అర్చకులు గజవాహనంపై అంతర్ ప్రాకార మండపంలోని కళ్యాణ మండపం పై అధిష్టింప చేసి మంగళ వాయిద్యాలు,వేదమంత్రాలతో పంచరాత్ర అగమశాస్త్ర పద్ధతిలో నిత్య కళ్యాణం నిర్వహించారు.భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు

# రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఆదాయపు పన్ను పరిమితి పెరుగుతుందా?

రాబోయే యూనియన్ బడ్జెట్ 2024-25 పాత, కొత్త ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడం, మధ్యతరగతి వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే కొన్ని మార్పులు కూడా తీసుకురావచ్చని అంటున్నారు. అంటే, ఊహించిన కొన్ని సర్దుబాట్లు పాత పాలనలో పన్ను స్లాబ్‌ల హేతుబద్ధీకరణను కలిగి ఉంటాయి. అలాగే, కొత్త పన్ను..రాబోయే యూనియన్ బడ్జెట్ 2024-25 పాత, కొత్త ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడం, మధ్యతరగతి వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే కొన్ని మార్పులు కూడా తీసుకురావచ్చని అంటున్నారు. అంటే, ఊహించిన కొన్ని సర్దుబాట్లు పాత పాలనలో పన్ను స్లాబ్‌ల హేతుబద్ధీకరణను కలిగి ఉంటాయి. అలాగే, కొత్త పన్ను మినహాయింపు పరిమితులను పెంచడం కూడా ఇందులో ఉంది. రెండూ ఆర్థిక వృద్ధిని, వినియోగదారుల వ్యయాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇదిలా ఉండగా పాత ఆదాయపు పన్ను విధానంలో కొన్ని పన్ను శ్లాబులు హేతుబద్ధీకరించబడతాయని అంచనాలు ఉన్నాయి. అంటే కొత్త పన్ను మినహాయింపు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచవచ్చు. ఎలాంటి మార్పులు రావచ్చు?ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ నివేదించింది. రూ.15 లక్షల కంటే ఎక్కువ జీతం పొందే వ్యక్తులకు పన్ను శ్లాబులను మార్చవచ్చని సమాచారం. ఎందుకంటే ప్రస్తుతం రూ.3 లక్షల నుంచి ప్రారంభమయ్యే ఆదాయానికి 5% నుంచి రూ. 15 లక్షల కంటే ఎక్కువ ఆదాయానికి పన్ను 30% పెరుగుతుంది. ఈ సందర్భంలో ఏటా రూ. రూ. 10 లక్షలు సంపాదించే వారిపై పన్ను రేట్లలో తగ్గింపు, గరిష్ట పన్ను రేటు 30%పై కొత్త పరిమితిని యోచిస్తోంది. అలాగే, నివేదికల ప్రకారం, కొత్త ఆదాయపు పన్ను కింద మినహాయింపు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. మధ్యతరగతి వినియోగాన్ని, దేశ జిడిపి వృద్ధిని మరింత ప్రోత్సహించడంలో భాగంగా కొన్ని వర్గాలకు చెందిన పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను ఉపశమనం కల్పించే ప్రయత్నాల మధ్య ఈ అభివృద్ధి జరిగింది.బైక్, కారు నుండి తెల్లటి పొగ వస్తుందా? సమస్యే..కారణం ఏంటో తెలుసా?ఇది



కూడా చదవండి:మీరు రైలు ప్రయాణం చేస్తున్నారా? టికెట్ ఉన్నా జరిమానా చెల్లించాల్సిందే.. ఎందుకో తెలుసా?వ్యక్తిగత పెట్టుబడి, తగ్గింపులు:బడ్జెట్ 2020లో ప్రవేశపెట్టింది. వ్యక్తులు పాత పన్ను విధానంలో కొన్ని పెట్టుబడులు, తగ్గింపులతో తక్కువ పన్నులను అందించడం, సాధారణంగా చాలా తగ్గింపులు, మినహాయింపులు లేకుండా తక్కువ పన్ను రేట్లను అందించే కొత్త వ్యవస్థ మధ్య ఎంచుకోవచ్చు. ఇక్కడ పన్ను చెల్లింపుదారులు నిర్దిష్ట పెట్టుబడులకు తగ్గింపులు లేదా ఇంటి అద్దె భత్యం, సెలవు ప్రయాణ భత్యం వంటి తగ్గింపులను క్లెయిమ్ చేయవచ్చు. తదనంతరం ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులు కొత్త పాలనకు మారాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఇది తగ్గింపులు, రాయితీలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ. 15 లక్షల కంటే ఎక్కువ ఉన్న వ్యక్తులు 30% అధిక పన్ను పరిధిలో ఉంచారు. అయితే, పాత పన్ను విధానం ప్రకారం, సంవత్సరానికి రూ. 10 లక్షల కంటే ఎక్కువ సంపాదించే వారికి ఇది వర్తిస్తుంది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ గ్రామ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం.ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీదేవిగూడెంకు చెందిన ప్రవీణ్,అనే యువకుడు వయస్సు సుమారు 27. బీబీన గర్‌లోని మొంటెస్సోరి స్కూల్‌లో బస్ డ్రైవర్ గా పనిచేస్తు న్నాడు.లక్ష్మీదేవి గూడెం పల్సర్ బైక్‌పై తన నివాసానికి వెళుతున్న సమయంలో ఎపి39టిఇ2289 అనే లారీ ట్యాంకర్ వెనుక వైపు నుంచి వచ్చి బైక్‌ను ఢీకొ ట్టింది.ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందాడు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న బీబీనగర్ పోలీసులు.

## జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నన్నే అజయ్

### అభినందించిన పాత్రికే యులు



జన సముద్రం న్యూస్ కోహెడ జూన్ 23: ( కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన సీనియర్ రిపోర్టర్ నన్నే అజయ్ కుమార్ టి యు డబ్ల్యూ జె (ఐ జే యు అనుబంధం) రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఖమ్మం లో జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధంగా ఉన్న యూనియన్ రాష్ట్ర శాఖ మహాసభలు శనివారం జరిగాయి. ఈ మహాసభ ల్లో అజయ్ కుమార్ ఎన్నికను ప్రకటించడం జరిగింది. హుస్నాబాద్ పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్ గా పని స్తున్న నన్నే అజయ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ, ప్రస్తుత సిద్దిపేట జిల్లాలోనూ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా శాఖలో కీలక బాధ్యతలను నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యల పట్ల స్పందిస్తూ, అందుబాటులో ఉండే నన్నే అజయ్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం కనబరుస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయిన అజయ్ కుమార్ కు హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ చెందిన సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు, పున్నం రాజు లుశుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. డబ్ల్యూజే యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులుకె. రంగాచారి ,పైడిపల్లి అరుణ్ కుమార్ లు హర్షం కనబరుస్తూ, అభినందించారు.

## చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ వలిగొండ మండల పరిధిలో పండ్లు కోయడానికి వెళ్లిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు.ఏదుల్లగూడెం గ్రామానికి చెందిన కొలను మోహన్ రెడ్డి టేకులసోమారం గ్రామ శివారులో అల్లనేరేడు పండ్లు కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారిపడి మృతి చెందాడు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆదివారం ఎస్సై మహేందర్ తెలిపారు.




## కార్మికుల సమస్య లే అజండా గా కార్మికా సంక్షేమ సంఘం సమావేశం

### సయ్యద్ అజ్మతుల్ల దేవర కొండ ఎలక్ట్రికల్ వర్కర్స్ ప్రెసిడెంట్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్: 23 భూపేష్ గుప్తా నగర్ లోఎలక్ట్రికల్ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా సాల్వా చారి అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలో కార్మికుల హక్కుల గురించి ప్రతినిత్యం కొట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు అదేవిధంగా ఎలక్ట్రికల్ సోదరులందరూ వృత్తిలో క్రమశిక్షణతో ముందుకు కొనసాగాలని ఆకాంక్షించడం జరిగింది ఎలక్ట్రికల్ దేవరకొండ అధ్యక్షులు పాష , రాష్ట్ర ఎలక్ట్రికల్ విభాగం అధ్యక్షులు రఘు , ప్రధాన కార్యదర్శి విఠల్ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైనం నిరంజన్ , ఉపాధ్యక్షులు వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి యాదగిరి , వర్కింగ్ ప్రెసిడెంట్ కాశీ నాయుడు ,మరియు రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ , నారగోని యాదయ్య ,శ్రీనివాస్ ,ఓఎల్ఈడి ప్రదినిధులు తదితరులు పాల్గొన్నారు కార్మికులకు అలాగే లేబర్ కార్డు అందజేశారు

## 24న అంగన్వాడీల ధర్నా జయప్రదం చేయండి..



అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యడమ సుమతమ్మ జూన్ 23 (జన సముద్రం న్యూస్ చింతపల్లి )అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యడమ సుమతమ్మ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అంగన్వాడిల సమస్యల పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బం దుల గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజుల సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్వాడీలకు తక్షణమే 18 వేల వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు హెల్పర్ కు 5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు లక్ష రూపాయలు ఆయాకు 50 వేలు మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అన్నారు. అంగన్వాడి లపై పనిబారం తగ్గించాలని ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని , ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 24 న జరిగే ధర్నా లో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ శాంత కుమారి రమ రమణ సరిత అలివేలు అంజలి పద్మ సంతోష జయమ్మ భారతి వీణ యాదమ్మ పాల్గొన్నారు




## గత రెండు నెలల నుంచి

## ధాన్యం డబ్బుల కోసం ఎదురుచూస్తున్న రైతులు

జనసముద్రంన్యూస్, జూన్ 23, ఆంధ్రప్రదేశ్.గత ప్రభుత్వం ఉండగా ఐకెపి ద్వారా రైతులు ధాన్యం అమ్ముకున్నారు. ఆ ధాన్యం డబ్బులు రెండు నెలల నుంచి రైతుల అకౌంట్లో జమ కాలేదు. రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మరలా పంట మొదలుపెట్టే టైం వచ్చింది, పెట్టుబడి పెట్టడానికి కూడా రైతులు దగ్గర డబ్బు లేదు. దయచేసి కొత్త ప్రభుత్వం వెంటనే రైతుల డబ్బులు జమ చేయవలసినదిగా కోరుచున్నారు. అన్నదాతలు ఎవరిని అడగాలో తెలియక అర్థం కాక మౌనంగా ఉండిపోయారు. దీని గురించి అధికారులు వెంటనే స్పందించాలని రైతులు వేడుకొంటున్నారు .




## భారతదేశంలో అతి తక్కువ ధరలో

## ఈవీ కారు లాంచ్.. వారే అసలు టార్గెట్

పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ఇటీవల కాలంలో ఈవీ కార్లు కూడా ఇబ్బడి ముబ్బడి మార్కెట్‌లో రిలీజ్ అవుతున్నాయి. ఎన్ని కార్లు రిలీజ్ అయినా మొదట్లో కార్ల మైలేజ్ విషయంలో వెనుకడుగు వేసిన కస్టమర్లు తాజాగా వాటి ధరలు విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులు సాధారణంగా బడ్జెట్ కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతూ ఉంటారు. అయితే వారికి అందుబాటులో ఒక్క ఈవీ కారు మార్కెట్‌లో లేదు. అయితే తాజాగా ఓ కారు బడ్జెట్ ప్రియులకు అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రముఖ ఈవీ కంపెనీలకు సవాల్ విసురుతుంది.భారతదేశంలో ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి గణనీయంగా ఉంది. ఈ ఈవీ వాహనాల్లో కార్లతో పోలిస్తే ఈవీ స్కూటర్లు అత్యంత ప్రజాదరణ పొందాయి. అయితే పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ఇటీవల కాలంలో ఈవీ కార్లు కూడా ఇబ్బడి ముబ్బడి మార్కెట్‌లో రిలీజ్ అవుతున్నాయి. ఎన్ని కార్లు రిలీజ్ అయినా మొదట్లో కార్ల మైలేజ్ విషయంలో వెనుకడుగు వేసిన కస్టమర్లు తాజాగా వాటి ధరలు విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులు సాధారణంగా బడ్జెట్ కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతూ ఉంటారు. అయితే వారికి అందుబాటులో ఒక్క ఈవీ కారు మార్కెట్‌లో లేదు. అయితే తాజాగా ఓ కారు బడ్జెట్ ప్రియులకు అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రముఖ ఈవీ కంపెనీలకు సవాల్ విసురుతుంది. ఎంజీ కామెట్ ఈవీ ధర రూ. 6.99 లక్షలతో నుంచి రూ. 9.53 లక్షల మధ్య లాంచ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎంజీ కామెట్ ఈవీ కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

# రైడ్ కోసం అధిక ఛార్జీలు వసూలు చేసిన ఉబెర్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన వినియోగదారుల కమిషన్

చండీగఢ్‌లోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఒక చిన్న రైడ్ కోసం అధిక ఛార్జీలు వసూలు చేసిన ఉబెర్ కస్టమర్‌కు పరిహారం మంజూరు చేసింది. ఆగస్టు 6, 2021న కేవలం 8.83 కిలోమీటర్ల ప్రయాణానికి రూ. 1,334 రైడ్ ఛార్జీ విధించింది. దీంతో బాధితుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించగా అశ్వనీ ప్రషార్‌కు రూ. 10,000తో పాటు చట్టపరమైన ఖర్చుల కోసం అదనంగా రూ. 10,000 ఇప్పించారు. ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ మన అవసరాలను బాగా తీరుస్తుంది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగం పెరగడంతో వివిధ యాప్స్ ద్వారా ప్రజా రవాణా కూడా పెరిగింది. ఊబర్, ఓలా వంటి యాప్స్ ద్వారా మన ఇంటి వద్ద నుంచే గమ్యస్థానానికి వెళ్లే సౌకర్యాలు పెరిగాయి. అయితే ఒక్కోసారి మనం ప్రయాణించిన దూరం కంటే అధికంగా చార్జీలను చెల్లించాల్సి వస్తుంది. చండీగఢ్‌లోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఒక చిన్న రైడ్ కోసం అధిక ఛార్జీలు వసూలు చేసిన ఉబెర్ కస్టమర్‌కు పరిహారం మంజూరు చేసింది. ఆగస్టు 6, 2021న కేవలం 8.83 కిలోమీటర్ల ప్రయాణానికి రూ. 1,334 రైడ్ ఛార్జీ విధించింది. దీంతో బాధితుడు వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించగా అశ్వనీ ప్రషార్‌కు రూ. 10,000తో పాటు చట్టపరమైన ఖర్చుల కోసం అదనంగా రూ. 10,000 ఇప్పించారు. ఉబెర్‌పై చర్యల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. అశ్వనీ ప్రషార్ తన రైడ్‌కు సంబంధించిన ముందస్తు ఛార్జీలు రూ. 359 చూపించగా అనంతరం అది రూ.1334 చూపించింది. దీంతో అశ్వనీ ప్రషార్ కస్టమర్ చాట్‌లు, ఈ-మెయిల్‌ల ద్వారా సమస్యను పరిష్కరించడానికి అతను ప్రయత్నించినప్పటికీ అతనికి ఎటువంటి పరిష్కారం లభించలేదు. దీంతో అతడు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. అయితే ఉబెర్ ఇండియా ఛార్జీల పెంపును సమర్థించింది. పర్యటనలో అనేక రూట్ డివియేషన్స్ దీనికి కారణమని పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ ముందస్తు ఛార్జీలు వాస్తవ ఛార్జీల మధ్య వ్యత్యాసం అన్యాయమైన వాణిజ్య పద్ధతిని కలిగి ఉందని వినియోగదారుల కమిషన్ పేర్కొంది. దీంతో వినియోగదారుడు మానసిక క్షోభ, వేధింపులకు పరిహారం పొందే అర్హతను గుర్తించి ప్రషార్‌కు అనుకూలమైన తీర్పు ఇచ్చారు. పారదర్శకతను కొనసాగించడంతో పాటు వినియోగదారుల నమ్మకాన్ని




నిలబెట్టడం ఉబెర్ వంటి సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత అని కమిషన్ పేర్కొంది. ప్రషార్‌కు పరిహారం చెల్లించడంతో అతని వ్యాజ్య ఖర్చులను భరించడంతోపాటు ఉబెర్ రూ. 10,000 మొత్తాన్ని వినియోగదారుల సంక్షేమ నిధికి జమ చేయాలని ఇది ఆదేశించింది. అడ్వాన్స్ బుకింగ్ సమయంలో అసలు కాంట్రాక్ట్ ఛార్జీల కంటే అదనపు ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి, దీనిని తిరస్కరించాలని తీర్పులో పేర్కొంది. బాధితుడి నష్టపరిహారం అందజేయాలని ఆదేశించింది. ఉబెర్, దాని డ్రైవర్ల మధ్య ఒప్పందాల చిక్కుల గురించి వినియోగదారులకు అంతర్దృష్టి లేదని డ్రైవర్ భాగస్వాములతో ఏవైనా రహస్య ఒప్పందాలు ఉన్నప్పటికీ ఉబెర్ కచ్చితంగా జవాబుదారీగా ఉంటుందని వెల్లడించింది. కోర్టు ఆదేశాలకు మేరకు ఇండియా ప్లాట్‌ఫారమ్‌కు సంబంధించిన విశ్వసనీయత గురించి వినియోగదారులకు భరోసా ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ ఉబెర్ క్రెడిట్స్‌లోని ఛార్జీలో కొంత భాగాన్ని గుడ్‌విల్ కింద వాపసు చేసింది.

# ఆ కంపెనీల్లో పెట్టుబడితో మూడేళ్లల్లోనే నమ్మలేని లాభాలు.. టాప్ సెవెన్ కంపెనీలివే

చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. ప్రస్తుత రోజుల్లో డబ్బు సంపాదించడం అనేది ప్రతి ఒక్కరూ చేసే పనే అయినా పెద్ద స్థాయి అవసరాలకు సొమ్ము లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే భవిష్యత్ అవసరాలను అర్థం చేసుకుని ఇప్పటి నుంచే పెట్టుబడి మార్గం వైపు పయనించే వాడే అప్పులపాలు కాకుండా ఉంటారని నిపుణుల భావన ఈ నేపథ్యంలో చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. అయితే ఇంత క్షీణతలో కూడా కొన్ని కంపెనీల పెట్టుబడిదారులు మాత్రం ఎలాంటి నష్టం లేకుండా లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం మూడేళ్ల నుంచి పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఇస్తున్న లార్జ్‌క్యాప్ ఈక్విటీ కంపెనీల గురించి ఓ సారి తెలుసుకుందాం.నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్‌పీ బీఎస్ఈ 100 ఇండెక్స్‌లో ఉన్న నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 23.09 శాతం, రెగ్యులర్ 22.06 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 23,307.26 కోట్లుగా ఉంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్‌నిఫ్టీ 100 ఇండెక్స్‌లో ఒక భాగం అయిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 20.29 శాతం, రెగ్యులర్లో 19.57 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 52,186.35 కోట్లుగా ఉన్నాయి. ఎస్అండ్ పీ బీఎస్ఈ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 19.77 శాతం, రెగ్యులర్ ప్లాన్లో 18.74 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 108.19 కోట్లుగా



ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్‌నిఫ్టీ 100 ఇండెక్స్ ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 20.08 శాతం, రెగ్యులర్ 19.37 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 31,859.12 కోట్లుగా ఉన్నాయి. బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్ద్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.31 శాతం రాబడిని ఆర్జించింది. రెగ్యులర్‌లో 16.90 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 1,823.14 కోట్లుగా ఉన్నాయి. ఇన్వెస్కో ఇండియా లార్ద్ క్యాప్ ఫండ్‌నిఫ్టీ 100 ఇండెక్స్‌లోని ఇన్వెస్కో ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.12 శాతం, రెగ్యులర్లో 16.44 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 955.75 కోట్లుగా ఉంది. ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 17.63 శాతం, రెగ్యులర్లో 15.85 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ.786.62 కోట్లుగా ఉన్నాయి. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# బంగారం ధరలు మరింత పెరుగుతాయా? మార్కెట్ నిపుణులు ఏం చెబుతున్నారు

బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రోజుకీ రోజుకీ కొత్త ఎత్తులను అందుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా ఒకే తరహాలో పెరుగుతూ వెళ్తున్నాయి. అయితే ఇటీవల ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించాయి. దీని ప్రధాన కారణం యూఎస్(యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో) ద్రవ్యోల్బణం. ఇది మార్కెట్ ను నిరాశలోకి నెట్టింది. అంతేకాక స్టాక్ మార్కెట్ తో పాటు క్రిప్టో కరెన్సీ మార్కెట్ కూడా గత పక్షం రోజులుగా ఇదే ట్రెండ్ ను చవిచూశాయి.బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రోజుకీ రోజుకీ కొత్త ఎత్తులను అందుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా ఒకే తరహాలో పెరుగుతూ వెళ్తున్నాయి. అయితే ఇటీవల ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించాయి. దీని ప్రధాన కారణం యూఎస్(యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో) ద్రవ్యోల్బణం. ఇది మార్కెట్ ను నిరాశలోకి నెట్టింది. అంతేకాక స్టాక్ మార్కెట్ తో పాటు క్రిప్టో కరెన్సీ మార్కెట్ కూడా గత పక్షం రోజులుగా ఇదే ట్రెండ్ ను చవిచూశాయి. అదే సమయంలో బంగారం రేట్లు కూడా కాస్త తగ్గినట్లు కనిపించాయి. ఈక్రమంలో రానున్న కాలంలో పరిస్థితి ఎలా ఉండబోతోంది. బంగారం, వెండి ధరల్లో మార్పులు ఎలా ఉంటాయి? ఈ విషయాలపై హెచ్‌డీఎఫ్సీ సెక్యూరిటీస్ లో కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..బంగారు రేట్లు తగ్గడానికి కారణం..బంగారం ధరలు ఇటీవలి ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి వెనక్కి తగ్గాయి. దీనికి కారణం నిరాశపరిచిన యూఎస్ ద్రవ్యోల్బణం డేటా సమీప-కాల యూఎస్ ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను నమోదు చేయడమే. ఇంతలో యూరోజోన్, చైనీస్ ఆర్థిక వ్యవస్థలలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ అశాంతి కూడా బంగారం ధరలు తగ్గడానికి కారణమవుతున్నాయి. ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది విలువైన పసుపు మెటల్ ధరకు మద్దతునిస్తుంది. పెట్టుబడి దారులకు రిస్క్ ఉంటుందా..గత రెండు వారాల్లో బంగారం ధర 5 శాతానికి పైగా పెరిగింది. కాబట్టి బంగారం పెట్టుబడిదారులు ప్రస్తుత బంగారం, వెండి ధరల్లో 2 శాతం నుంచి 3 శాతం కరెక్షన్ కోసం వేచి ఉండాలి. ఫిబ్రవరి 2024కి సంబంధించిన నిరాశాజనకమైన యూఎస్ ద్రవ్యోల్బణం డేటా యూఎస్ ఫెడ్‌ని కీలక వడ్డీ రేట్లను పెంచడానికి



బలవంతం చేయవచ్చు. ఇది యూఎస్ ట్రెజరీ ఈల్డ్‌లు, యూఎస్ డాలర్ ఇండెక్స్‌లో ర్యాలీని పెంచింది. ఫలితంగా బంగారంపై ప్రతికూలతలు కలుగచేస్తుంది. మరోవైపు బంగారం ధరలు, స్టాక్ మార్కెట్, బిట్‌కాయిన్ ధరలు ఒకే దిశలో కదులుతున్నాయి. దీనికి కారణం ఏంటంటే లిక్విడిటీ, మొమెంటం ఈ మూడు ఆస్తులను కలిపి నడుపుతున్నాయి. బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లకు డిమాండ్ పెరగడం వంటి ప్రత్యేక అంశాలు కూడా బంగారం ధరలు, స్టాక్ మార్కెట్ ట్రెండ్‌లు, బిట్‌కాయిన్ ధరలు ఒకే దిశలో వెళ్లడానికి కారణం.యూఎస్ ఫెడ్ వడ్డీ రేటు సమీప కాలంలో బులియన్ ధరలను నిర్దేశిస్తుందని భావిస్తున్నారు. ఇది కాకుండా, భౌగోళిక రాజకీయ అశాంతి, రాజకీయ అనిశ్చితి మరింత పెరగడం, భవిష్యత్తులో మార్కెట్‌లో బంగారానికి డిమాండ్‌ను పెంచవచ్చు. ఈ క్రమంలో దీర్ఘకాలిక కోణంలో చూస్తే సెప్టెంబర్ 2024 చివరి నాటికి, కామెక్స్ స్పాట్ గోల్డ్ ధర 2,250 డాలర్ల నుంచి 2,300 డాలర్ల పెరగవచ్చు. మన దేశ కరెన్సీ ప్రకారం ఆ ధరలు రూ. 67,000 నుంచి రూ. 67,500 వరకూ పెరిగే అవకాశం. వెండి ధర నేడు ఔన్సుకు 20డాలర్ల నుంచి 27డాలర్ల వరకు విస్తృత స్థాయిలో ఉంది. ముగింపు 27డాలర్ల స్థాయి కంటే ఎక్కువ బ్రేక్అవుట్ ఇచ్చిన తర్వాత వెండి ధర బుల్లిష్‌గా మారవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# అతి తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్లు.. ఈ బ్యాంకుల్లో ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువే

ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక వెసులుబాటును కల్పించేవి పరనల్ లోన్లు(వ్యక్తిగత రుణాలు). బయటి వ్యక్తుల వద్ద అప్పులు చేయకుండా బ్యాంకులో ఎటువంటి తనఖా లేకుండా మంజూరయ్యే లోన్లు ఇవి. ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. రుణ గ్రహీతల వయస్సు, వారి క్రెడిట్ చరిత్ర, నెలవారీ ఆదాయం, ఇప్పటికే ఉన్న రుణాలు, మొత్తం ఆర్థిక పరిస్థితి,




యజమాని వర్గం (ఎంఎన్సీ/ ప్రభుత్వం/ రక్షణ, మొదలైనవి)ను బట్టి మారుతుంటుంది. అదే సమంలో మీ క్రెడిట్ స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే,




# పేటీఎంలో మన సొమ్ము సురక్షితమేనా..? అనుమానాలకు చెక్ పెట్టాల్సిందే

ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి 15 తర్వాత కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతించకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా/ వాలెట్‌ను నియంత్రిస్తూ ఆదేశాన్ని జారీ చేసింది. అయితే పేటీఎం ద్వారా పెట్టుబడి పెట్టిన మన సొమ్ము ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ పెట్టుబడుల పరిస్థితి ఏంటి? అనే అనుమానం చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో పేటీఎం ఇటీవల ఎఫ్ఏక్యూలను రిలీజ్ చేసింది.ప్రస్తుత రోజుల్లో భవిష్యత్ అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పెట్టుబడి పెట్టడం పరిపాటిగా మారింది. 2016 నోట్ల రద్దు సమయంలో లైమ్‌లైట్‌లోకి వచ్చిన పేటీఎం ద్వారా కొంత మంది పెట్టుబడిదారులు వివిధ పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టారు. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి 15 తర్వాత కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతించకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా/ వాలెట్‌ను నియంత్రిస్తూ ఆదేశాన్ని జారీ చేసింది. అయితే పేటీఎం ద్వారా పెట్టుబడి పెట్టిన మన సొమ్ము ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ పెట్టుబడుల పరిస్థితి ఏంటి? అనే అనుమానం చాలా ఉంటుంది. ఈ నేపథ్యంలో పేటీఎం ఇటీవల ఎఫ్ఏక్యూలను రిలీజ్ చేసింది. ఈ ఎఫ్ఏ?క్యూల్లో మన అనుమానాలన్నీ నివృత్తి చేసుకోవచ్చు. కాబట్టి పేటీఎం ఎఫ్ఏక్యూల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పేటీఎం యాప్, దాని సేవలు మార్చి 15 తర్వాత పని చేస్తూనే ఉంటాయా?అవును, వినియోగదారులు ఎటువంటి అంతరాయం లేకుండా పేటీఎం యాప్‌లో సేవలను ఉపయోగించుకోవచ్చు.పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్బాక్స్, కార్డ్ మెషీన్లు సజావుగా పనిచేస్తూనే ఉంటాయా?అవును పేటీఎం క్యూఆర్ కోడ్‌లు, సౌండ్ బాక్స్, కార్డ్ మెషీన్లు కూడా పూర్తిగా పనిచేస్తాయి. ఇది వారి రోజు వారీ లావాదేవీల కోసం ఈ సేవలపై ఆధారపడే మిలియన్ల మంది వినియోగదారులు, వ్యాపారులకు నిరంతర సౌలభ్యాన్ని అందిస్తుంది. టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చా?పేటీఎం యాప్‌లోని చలనచిత్రాలు, ఈవెంట్లు, ప్రయాణం (మెట్రో, ఫ్లైట్, రైలు, బస్సు) టిక్కెట్ బుకింగ్స్, మరిన్నింటితో సహా అన్ని ఇతర సేవలు పూర్తిగా పనిచేస్తాయి. రీచార్జ్ చేసుకోవచ్చా..?వినియోగదారులు తమ మొబైల్ ఫోన్, డీటీహెచ్ లేదా ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లను రీఛార్జ్ చేయడం కొనసాగించవచ్చు. పేటీఎం యాప్ ద్వారా నేరుగా అన్ని యుటిలిటీ బిల్లులను (విద్యుత్, నీరు, గ్యాస్, ఇంటర్నెట్) సులభంగా చెల్లించవచ్చు. పేటీఎం డీల్స్ రెస్టారెంట్ ఆఫర్లుఅవును పేటీఎం డీల్స్ మునుపటిలాగా మార్చి 15 తర్వాత కూడా నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయి. వినియోగదారులు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఆఫర్లు, డిస్కౌంట్లను ఆస్వాదించడాన్నిసిలిండర్లు, విద్యుత్ బిల్లులు కట్టవచ్చా?అవును, మీరు ఈ సదుపాయాన్ని కొనసాగించవచ్చు.బీమా కొనుగోలు వినియోగదారులు బైక్, కారు, ఆరోగ్యం, మరిన్నింటి కోసం కొత్త బీమా పాలసీలను కొనుగోలు చేయడం కొనసాగించవచ్చు లేదా పేటీఎం యాప్‌ను ఉపయోగించి ప్రీమియంలు చెల్లించవచ్చు. ఫాస్టాగ్‌ను కొనుగోలు చేయవచ్చా..?అవును ఇప్పటికే పేటీఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫాస్టాగ్స్‌ను అందిస్తుంది. అలాగే పేటీఎం యాప్‌లో ఇతర భాగస్వామ్య బ్యాంకుల ఫాస్టాగ్ రీఛార్జ్‌లను కూడా అందిస్తుంది. అయితే మీరు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్లను కొనుగోలు చేయలేరు పెట్టుబడులు సురక్షితమేనా..?పేటీఎం మనీతో ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్లు లేదా ఎన్‌పీఎస్ కస్టమర్ల పెట్టుబడులు సురక్షితంగా ఉన్నాయి. పేటీఎం మనీ లిమిటెడ్ సెబీ-నియంత్రణ మరియు పూర్తిగా కట్టుబడి ఉంది.పేటీఎం యాప్‌లో బంగారం కొనడం లేదా అమ్మవచ్చా..?మీరు పేటీఎం యాప్‌లో డిజిటల్ బంగారాన్ని కొనడం లేదా అమ్మడం కొనసాగించవచ్చు. అలాగే మీ పేటీఎం గోల్డ్ ఇన్వెస్ట్మెంట్స్ పని చేస్తున్నాయి. ఎంఎంటీసీ-పీఏఎంపీతో రక్షణ ఉంటుంది.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.




# ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను ఎలా మార్చాలి

ప్రస్తుతం ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఇది అనేక వాటికి లింక్ చేయవచ్చు. ఇది గుర్తింపు పత్రం మాత్రమే కాదు, చిరునామా రుజువు కూడా. ఇది వివిధ ప్రభుత్వ సబ్సిడీలకు కూడా ఆధారం. ఆధార్ కార్డ్‌లో వ్యక్తి ఫోటో, చిరునామా మొదలైన వాటితోపాటు బయోమెట్రిక్ డేటా ఉంటుంది. ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ చేయడం తప్పనిసరి అయిపోయింది..ప్రస్తుతం ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఇది అనేక వాటికి లింక్ చేయవచ్చు. ఇది గుర్తింపు పత్రం మాత్రమే కాదు, చిరునామా రుజువు కూడా. ఇది వివిధ ప్రభుత్వ సబ్సిడీలకు కూడా ఆధారం. ఆధార్ కార్డ్‌లో వ్యక్తి ఫోటో, చిరునామా మొదలైన వాటితోపాటు బయోమెట్రిక్ డేటా ఉంటుంది. ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ చేయడం తప్పనిసరి అయిపోయింది. అయితే మొబైల్ నంబర్ లింక్ చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆన్‌లైన్ ఆధార్ ధృవీకరణకు మొబైల్ నంబర్ అవసరం. అలాగే ఆధార్ కార్డుకు లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను మార్చుకోవచ్చు. మొబైల్ నంబర్‌ని ఆధార్ కార్డ్‌కి లింక్ చేయడం ఎలా? మీకు సమీపంలోని ఏదైనా ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లండి. అక్కడి సిబ్బంది నుంచి సంబంధిత ఫారాన్ని పొంది నింపాలి. ఆ తర్వాత మీ వేలి బయోమెట్రిక్ తీసుకుంటారు. డేటాబేస్‌లోకి లాగిన్ అవుతుంది. ఇప్పుడు మొబైల్ నంబర్ మీ ఆధార్ డేటాబేస్‌కు జోడించబడుతుంది. దీని కోసం 50 రూపాయల చార్జ్ చేయబడం జరుగుతుంది. మొబైల్ నంబర్‌ను మార్చడం ఎలా? ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కి వెళ్లి సంబంధిత ఫారమ్‌ను పొంది నింపండి. మీ బయోమెట్రిక్ ద్వారా ఆధార్ లాగిన్ అవుతుంది. ఇప్పుడు దానికి మీ కొత్త మొబైల్ నంబర్‌ను జోడించండి. 30 రోజుల్లోగా ఆధార్ డేటాబేస్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ అవుతుంది. ఈ సేవకు రూ.50 చార్జీ ఉంటుంది. ఇదిలా ఉండగా, ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌ను మార్చుకునే ఎంపిక ఇప్పుడు నిలిపివేయబడింది. ఆధార్ కేంద్రానికి వెళ్లకుండానే ఆధార్ సేవ పొందేందుకు మార్గం ఉంది. ఇండియా పోస్ట్ సర్వీస్ వెబ్‌సైట్ ద్వారా ఇది సాధ్యమవుతుంది. దీని కోసం ఇక్కడున్న లింక్‌ను క్లిక్ చేయాల్సి ఉంటుంది. పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ మొదలైన వివరాలను పూరించండి. ఆ తర్వాత సర్వీస్ డ్రాప్‌డౌన్‌లో ఆధార్ సేవలను ఎంచుకోండి ఇక్కడ ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రెండు ఎంపికలు ఉంటాయి. ఆధార్ నమోదు, ఆధార్‌కు మొబైల్ లింక్ చేయడం.